ప్రజా విశ్వంభర

# అంబరాన్నంటిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు

- రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగను తలపించిన ఉత్సవాలు
- మహిళల ఆత్మవిశ్వాసానికి వేదికగా నిలిచిన కార్యక్రమాలు
- మహిళా సంఘాల ఆర్టీసీ అద్దె బస్సులు, వ్యాపారాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- అధికారులకు, మహిళా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క




**విశ్వంభర, హైదరాబాద్ :** ఇందిరా మహిళా శక్తి సంబురాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాన్ని తలపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వినూత్న కార్యక్రమాలతో మహిళా స్వయం సహాయక బృందాలు సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఇందిరా మహిళా శక్తి సంబురాలు బతుకమ్మ వేడులకు తలపిస్తున్నాయి.ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొంటు తమకు దక్కిన గౌరవాన్ని చాటుతున్నారు. ఆర్థిక విజయాలు సాధించిన మహిళ సంఘాలు మంత్రుల నుంచి సన్మానాలు అందుకున్నాయి. ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటు వడ్డీ చెక్కులను పంపిణి చేస్తున్నారు. మహిళా శక్తిని అభినందిస్తూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను వివరిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. మహిళా సంఘాలచే నిర్వహించబడే ఆర్టీసీ నూతన అద్దెబస్సులను, వివిధ వ్యాపారాల ప్రారంభోత్సవాలు చేస్తూ మహిళా సంఘాలను ప్రొత్సహిస్తున్నారు. ఈ సంబురాల్లో భాగంగా మహిళల విజయగాథలు, ప్రభుత్వ ప్రొత్సాహంతో సాగిస్తున్న వ్యాపారాలు, పొందుతున్న ఆదాయం, తమ వ్యాపార అనుభవాలను వేదికలపై వివరించారు. వేల కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పించడంతో పాటు అన్ని వ్యాపారాల్లో తమకు అవకాశం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా సాగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు శుక్రవారంతో ముగియనున్నాయి. పది రోజుల పాటు నియెజకవర్గాల్లో మహిళా సందోహమే కనిపించింది. ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు మహిళా సాధికారత కు వేదికగా నిలిచాయి. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా ఈ దఫా మహిళా సంఘాలకు రూ. 344 కోట్ల ను ప్రభుత్వం చెల్లించింది. ఇందులో గ్రామీణ మహిళ సంఘాలకు రూ. 300 కోట్లు , పట్టణ మహిళా సంఘాలకు రూ. 44 కోట్ల చెల్లింపులు చేసింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, వారి చే సొంత వ్యాపారాలను ప్రారంబింప చేసేందుకు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో బాగంగా ప్రతి ఏటా కనీసం రూ.25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంక్ లింకేజ్ ద్వారా మహిళా సంఘాలకు ప్రభుత్వమే రూణాలను సమకూర్చుతోంది. మహిళలు తీసుకున్న లోన్లకు సకాలంలో వడ్డీలు చెల్లిస్తోంది. దీంతో పాటు ప్రమాద బీమా, లోన్ బీమా వంటి స్కీంలను అమలు చేస్తుంది. దీంతో ప్రమాద వశాత్తు మహిళా సభ్యురాలు మరిణిస్తే ఆ కుంటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఎవరన్న మహిళలు నష్టాలతో బ్యాంకు లోన్లు చెల్లించలేని పరిస్థిలో ఉంటే, ఇతర మహిళలకు భారం కాకుండా ప్రభుత్వమే రూ.2 లక్షల వరకు లోన్ బీమా చెల్లిస్తుంది. ఇప్పటివరకు 410 మంది సభ్యులకు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రూపాయలు చెల్లించగా, లోన్ బీమా కింద 5474 మంది సభ్యులకు రూ. 2 లక్షల వరకు చెల్లింపులు చేసింది. ప్రమాద బీమా, లోన్ బీమా తోపాటు ప్రజా ప్రభుత్వం సకాలంలో వడ్డీలు చెల్లిస్తుండటంతో ఉత్సాహంగా మహిళా సంఘాల్లో కొత్త సభ్యులు ఉత్సాహంగా చేరుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 1.67 లక్షల మంది మహిళలు మహిళా సంఘాల్లో కొత్తగా సభ్యులుగా చేరారు. దీంతో పాటు మహిళా సంఘాల్లో చేరే సభ్యుల అర్హత వయసును సడలించారు. గతంలో 18 నుంచి 60 సంవత్సరాల వయసులో గల మహిళలకే అవకాశాలుండగా...ఇప్పుడు 1565 ఏండ్ల మహిళలకు మహిళా సంఘాల్లో చేరే అవకాశం కల్పించారు. దీంతో పాటు దివ్యాంగ మహిళలకు ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఊపందుకుంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలకు ప్రాధాన్యత విశేషంగా పెరుగుతోంది. దీంతో మహిళా స్వయం సహాయక సంఘాల్లో ప్రస్తుతం ఉన్న 64 లక్షల సభ్యత్వాన్ని కోటి వరకు చేర్చే కార్యచరణను అమలు చేస్తున్నారు. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో చురుగ్గా మంత్రి సీతక్క..



ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క చురుకైన పాత్ర పోషిస్తు మహిళా శక్తిని చాటుతున్నారు. రాష్ట్ర క్యాబినెట్ సభ్యులంతా తమ సొంత నియోజకవర్గాల్లో, తాము ఇంచార్జ్ గా ఉన్న జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో పాల్గొంటు కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. కాగా మంత్రి సీతక్క సంబురాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు. సంబరాల్లో భాగంగా కామారెడ్డి, పెద్దపల్లి, ములుగు, ఇల్లందు, భూపాల పల్లి తో పాటు ఇతర నియోజకవర్గాల్లో వరుస కార్యక్రమాల్లో పాల్గోని మహిళల్లో ఉత్తేజాన్ని నింపారు. మహిళ సాధికారత కు ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రధాన్యతను వివరించారు. తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేయడం మొదలుకుని రంగాల వారిగా మహిళా సంఘాలకు ఇస్తున్న అవకాశాలను మంత్రి సీతక్క ప్రజలకు వివరించారు. ఆడబిడ్డల భాగస్వామ్యంతో రైజింగ్ తెలంగాణ 2047 లక్ష్యాన్ని సాధిస్తామన్న నమ్మకాన్ని గురువారం నాడు ములుగులో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల వేదికగా వ్యక్తపరిచారు. ప్రభుత్వ ప్రొత్సహంతో స్వయం ఉపాధి నుంచి సంపద సృష్టి దాకా మహిళా సంఘాలు ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతం చేస్తామని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వ చేయుతతో మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలను విజయవంతం చేసిన సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. సంబురాలను సజావుగా సాగేలా కృషి చేసిన సెర్ప్ సీఈవో దివ్యా దేవ రాజన్, అడిషనల్ సీఈఓ కాత్యాయని, జిల్లా కలెక్టర్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లాల అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్!



**విశ్వంభర, హనుమకొండ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఎల్ఈడి బల్బులు తయారు చేయు విధానం పై ఇచ్చిన నైపుణ్య శిక్షణ గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కళాశాల అధ్యాపకులు ఎల్ఈడి బల్బులు తయారుచేయు విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల నైపుణ్య శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని స్వయంగా ఎల్ఈడి బల్బులు తయారు చేసే పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారన్నారు. మునుముందు ఇటువంటి సాంకేతిక నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు , వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ సరిత, డాక్టర్ బి సరిత, డాక్టర్ ప్రశాంత్, ఎల్ఈడి బల్బ్ తయారు చేయు విధానాన్ని నేర్పిన మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఓ పాషాకు సీఎం మేన కోడళ్ళు పరామర్శ



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు లయన్స పీఆర్వో, విద్యానగర్ కాలనీసంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఏ పాషాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మేన కోడళ్ళు గోలి పద్మ, యెన్నం సంధ్య పరామర్శించారు. పాషా సతీ మణి షాహిన్ ఇటీవల మృతిచెందింది. ఆమనగల్లు పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం పాషాతో పాటు ఆయన కూతుళ్లు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. షాహిన్ మృతిపట్ల సంతాపం తెలిపి మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముక్రం ఖాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియాలు ఏర్పాటు చేయండి




**విశ్వంభర, ఆమనగల్లు:** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి నీ గురువారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సి ంహ్మా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని స్పోర్ట్స్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి ఏడాది పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అమనగల్లు, కడ్తాల్ మండల కేంద్రాలలో మినీ స్టేడియాలు ఏర్పాటు చేయాలని , ప్రతిభ గలిగిన క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా చేయూతనందించి ప్రోత్సహించాలని వినతి పత్రాలు అందజేశారు.

## రైల్వే జీఎంని కలిసిన ఎమ్మెల్యే నాయిని



**విశ్వంభర, హనుమకొండ :** కాజీపేట రైల్వే జంక్షన్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ గా నూతనంగా నియమితులై నేడు కాజీపేటకు విచ్చేసిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ ని కాజీపేట రైల్వే స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి KUDA చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ శాలువాతో సత్కరించి నూతన జీఎం కి ఎమ్మెల్యే నాయిని స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

## జగన్నాథం స్ఫూర్తి తో ఉద్యమిద్దాం : సిపిఎం




**విశ్వంభర, నెల్లికుదురు:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటం చేసిన స్వర్గీయ పెరుమాండ్ల జగన్నాథం ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమిద్దామని సిపిఎం మండల కార్యదర్శి ఇసం పెల్లి సైదులు పిలుపునిచ్చారు.నెల్లికుదురులో జగన్నాథం 44వ, వర్ధంతిని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయ కార్మికులు,కర్షకులు గౌడ గీతన్నల సమస్యలపై జగన్నాథం పోరాడారన్నారు.సమస్యల పరిష్కారం ఉద్యమ మార్గం ఎర్రజెండా అన్నారు కార్యక్రమంలో సిపిఎం నాయకులుబాబుగౌడ్,హనుమంతు,యాకయ్య,నరేష్,శ్రీను ,యాదయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష పుష్పార్చన



**విశ్వంభర, మురాద్ మహల్ గౌలిపుర :** ఆషాడ మాసం బోనాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమంలో బస్తీలోని మహిళలంతా ఒకటై ఈ యొక్క లక్ష పుష్పఅర్చన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దొంకిని ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించినట్టుగా వివరించారు కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి ఆవుల మణికంఠ,చిట్టెం శ్యామరావు,కే సత్యనారాయణ, ఏ మాణిక్యరావు,ఏ బిక్షపతి,ఏ సత్తప్ప,కురిడే శ్రీకాంత్,బి శ్యాం కుమార్,గణేష్ కుటుంబ సభ్యులతో పాటు పాల్గొనిఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

## తిరుపతిరెడ్డి హెచ్ఈఓకు ఉత్తమ సేవ పురస్కారం



**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెచ్ఈఓ తిరుపతి రెడ్డి కి ఉత్తమ సేవా పురస్కారాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ మేరకు హైద్రాబాద్ కామినేని మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెచ్ఈఓ తిరుపతిరెడ్డి కి డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ గీత సత్కరించి ప్రశంసాపత్రం, మెమొంటో అందజేసి అభినందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఏవో షఫీ, జిల్లా డెమో అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి అక్రమ్, పూనమ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు సమిష్టి కృషి చేయాలి

**- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**



**విశ్వంభర, మెదక్ :** ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరువ చేయడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలిసి శాఖల వారీగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ముందుగా విద్యా వైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, సంక్షేమం, పరిశ్రమలు, వివిధ శాఖల ప్రగతి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో విద్యా, వైద్యంతో పాటు సంక్షేమం ప్రగతి పథంలో ముందుకు పోతున్నాయని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మెదక్ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు సమిష్టి కృషి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ ఎమ్మెల్యే ఇంటి వద్ద ఉద్రిక్తత

**విశ్వంభర, నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, తన ఇంటిపైకి కాంగ్రెస్ నాయకులను దాడికి పంపి రణరంగం చేయించిన మానాల మోహన్ రెడ్డి.. నీ కడుపు సల్లబడిందా..? అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజాసమస్యలపై ప్రశ్నించే హక్కు తనకు లేదా అని ఆయన ప్రశ్నించారు. వేల్పూర్‌లోని తన ఇంటి నుంచి గురువారం వీడియో సందేశం విడుదల చేశారు. తన ఇంటిపైకి దాడికి పంపితే ప్రజలకు జరిగే ఉపయోగమేమిటన్నారు. తన ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.

**ఎన్ఆర్ఐ బోర్డు ఏది..?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలిచ్చిందని వాటిలో సగానికి పైగా హామీలు నెరవేర్చలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. ఎన్ఆర్ఐ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశానన్నారు. అలాగే గల్ఫ్ కార్మికుల టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలని.. గల్ఫ్ మృతులకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని తాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశానని స్పష్టం చేశారు.

**వరంగల్ నుంచి కాంగ్రెస్ దండుని దింపుతారా..?**

తాను అడిగిన న్యాయమైన డిమాండ్లను పక్కనపెట్టి వరంగల్ నుంచి కాంగ్రెస్ అనుచరులను పిలిపించి నా ఇంటిపైకి ఉసిగొల్పారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నా ఇంట్లోకి చొరబడి నా సోదరుడిపై దాడి చేయడమే కాకుండా ఇంట్లోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి హంగామా సృష్టించారన్నారు. ఎన్ఆర్ఐ ఫోరం, కాంగ్రెస్ నాయకుడు నంగి దేవేందర్ రెడ్డి దాడి చేయగా.. అతడిని పోలీసులు రంగప్రవేశం చేసి బయటకు తీసుకొచ్చారన్నారు. తాను ఎవరి ఇంటిపైకి దాడికి వెళ్లలేదని.. కాంగ్రెస్ నాయకులే నా ఇంటిపైకి దాడికి వచ్చారని.. ఇది ఎంతవరకు భావ్యమని ప్రశ్నించారు. ప్రజల తరపున ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టమనే నా తప్పా అని ఆయన ప్రశ్నించారు.

## టీచర్ బదిలీపై రేగుంట గ్రామస్తుల నిరసన



**విశ్వంభర, మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలిని రేగుంట గ్రామానికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ రేగుంట గ్రామస్తులు పేరెంట్స్ రేగుంట పాఠశాలకు చేరుకుని నిరసన తెలియచేసారు.. పాఠశాల విద్యార్థులు 123ప్రీ ప్రైమరీ విద్యార్థులు 19 మంది మొత్తం 142 మంది విద్యార్థులున్న పాఠశాల నుండి టీచర్ బదిలీతో రేగుంట పాఠశాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్, కల్వకుంట్లసంజయ్ కి రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ &స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్‌యాదవ్ తెలియచేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ DEO మరియు MEO తో మాట్లాడి బదిలీని నిలిపివేయడంతో నిరసన కార్యక్రమాన్ని ఆపివేశారు అనంతరం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, బొల్లారపునరహరి రేగుంట గ్రామస్తులు మాట్లాడుతూ బదిలీ నిలిపివేతను ఇలాగే కొనసాగించాలని మధ్యపెట్టి మళ్ళీ బదిలీ చేస్తే ధర్నా చేసి న్యాయం జరిగేలా పోరాడతామన్నారు. విద్యార్థుల బాగు కోసం బదిలీ నిలిపివేతకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ భసీర్, కుక్కుదుగు అశోక్, దురిశెట్టి ప్రకాష్, శ్రీనివాస్, దండికే వెంకటేష్, పిప్పెర రమేష్, నాగరాజుఆరెళ్ల చిన్న శంకర్, మహిళా పేరెంట్స్ పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి




**విశ్వంభర, సూర్యాపేట:** డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ వట్టే జానా యాదవ్ మరియు ఆయన అనుచరుల ఫోన్లను 2023 శాసనసభ ఎన్నికల ముందు టాపింగ్ చేయించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వట్టే జానా యాదవ్ అనుచరులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టి గుంతకంట్ల జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో బి ఎస్ పి పార్టీ తరఫున యాదవ్ పోటీ చేసిన సమయంలో జగదీశ్ రెడ్డి తాను ఓడిపోతాననే భయంతో, వట్టె జానయ్య యాదవ్ పైఅక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా ఆయన ఫోన్లను ఆయన అనుచరుల ఫోన్లు టాపింగ్ చేయించారని వట్టే జాయిన్ యాదవ్ కు ఓట్లు పడకుండా కుట్రలు చేశారని వారు ఆరోపించారు. జగదీష్ రెడ్డికి వ్యతిరేకంగా బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీలు ఏకమై ఉద్యమంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోరాటం చేస్తామని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేంత వరకు కూడా ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యంగా పోరాటం చేస్తారని వారు తెలియజేశారు.



**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కోహెడ మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంక్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వెళుతూ కలెక్టరేట్‌లో స్వల్పకాల విడిది కోసం ఆగారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను కలెక్టర్ కె.హైమావతి, సీపీ అనురాధ, అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.**

**- విశ్వంభర, సిద్దిపేట**



# విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం

**- విద్యా కమిషన్ మెంబర్ వెంకటేష్**

**విశ్వంభర, తలకొండపల్లి:** తెలంగాణలో ఉన్న ప్రాథమిక, ఉన్నత విద్యా సంస్థలలో మరియు గురుకుల విద్యాలయాల్లో విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు , ప్రైవేటు విద్యాసంస్థలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీలు , విద్యార్థిని విద్యార్థుల ఆత్మహత్యలతో పాటు ఇతర విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తలకొండపల్లి యువ నాయకులు పెరుమాండ్ల సురేష్ తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ డిపార్ట్మెంట్ ఛాంబర్ లో చారగొండ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ విద్యా కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం కృత నిశ్చయంతో ఉందని విద్యార్థుల సమస్యల కోసమే విద్యా కమిషన్ పనిచేస్తుందని తెలంగాణ విద్య కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ తెలిపారు.